జగిత్యాల: ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాలలో హాల్ టికెట్ నంబర్ చూసుకుంటున్న అభ్యర్థులు

జగిత్యాల: ఎన్ఎస్వీ డిగ్రీ కళాశాల వద్ద కలెక్టర్ సత్యప్రసాద్, ఇతర అధికారులు

జగిత్యాల కలెక్టరేట్: ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాల వద్ద బందోబస్తును పర్యవేక్షిస్తున్న డీఎస్పీ రఘుచందర్

సజావుగా గ్రూప్-3 పరీక్షలు

- పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ సత్యప్రసాద్, ఇతర అధికారులు
- పోలీసుల ఆధ్వర్యంలో హెల్ప్‌డెస్క్‌లు, ఉచిత రవాణా సదుపాయం

కొడిమ్యాల: జేఎన్టీయూ కళాశాల వద్ద అభ్యర్థులు తనిఖీ చేస్తున్న సిబ్బంది

జగిత్యాల, నవంబర్ 17: జిల్లాలో ఆదివారం నిర్వహించిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలోని 34 పరీక్ష కేంద్రాల్లో 10,656 మంది అభ్యర్థులకు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ బీ సత్యప్రసాద్, పరీక్షల రీజనల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. 10,656 మంది అభ్యర్థులకు గానూ ఉదయం 5,563 మంది, మధ్యాహ్నం 5,544 మంది హాజరైనట్లు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ కళాశాల, ఎన్ఎస్వీ డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రాంమోహన్, అధికారులు, తదితరులున్నారు.

కోరుట్ల, నవంబర్ 17: పట్టణంలోని 8 పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. అభ్యర్థులకు సేవలందించేందుకు కొత్త బస్టాండ్, నంది చౌరస్తా వద్ద పోలీసుల ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలను మెట్‌పల్లి డీఎస్పీ రాములు పరిశీలించారు. బందోబస్తులో కోరుట్ల, మెట్‌పల్లి సర్కిల్ పరిధిలోని సీఐలు సురేశ్‌బాబు, నిరంజన్‌రెడ్డి, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రానికి రెండు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన ఇద్దరు అభ్యర్థులను పోలీసులు లోనికి అనుమతించలేదు. అలాగే, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్ష రాసేందుకు నాలుగు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన మెట్‌పల్లికి చెందిన ఒకరిని పోలీసులు పరీక్ష కేంద్రంలోకి అనుమతించలేదు.

కొడిమ్యాల, నవంబర్ 17: నాచుపల్లి జేఎన్టీయూలోని రెండు సెంటర్లలో 1208 మంది

కోరుట్ల: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభ్యర్థులను తనిఖీ చేస్తున్న పోలీసులు

అభ్యర్థులకు గానూ 446 మంది హాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ జగదీశ్ తెలిపారు. 762 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో హెల్ప్‌డెస్క్‌లు, ఉచిత రవాణా సదుపాయం

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 15: గ్రూప్-3 పరీక్షలు రాసే అభ్యర్థుల సౌకర్యార్థం పోలీసులు జగిత్యాల పట్టణంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లు, సెంటర్లకు చేర్చేందుకు ఉచితంగా ఆటోలను అందుబాటులో ఉంచారు. ఎస్పీ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, కరీంనగర్ రూట్‌లోని చిన్నకెనాల్ చౌరస్తా వద్ద హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేశారు. హెల్ప్ డెస్క్‌లో పోలీసులను అందుబాటులో ఉంచి అభ్యర్థులకు సహాయకారిగా ఉంచారు. హెల్ప్ డెస్క్ వద్ద ఆటోలు, బ్లూకోల్ట్స్ బైక్‌ను అందుబాటులో ఉంచారు. పరీక్షకు హాజరయ్యే దివ్యాంగులు, మహిళలను హెల్ప్ డెస్క్ వద్ద ఏర్పాటు చేసి ఆటోలు, బైక్‌ల ద్వారా పోలీసులు పరీక్ష కేంద్రాలకు తరలించారు. అడిషనల్ ఎస్పీ భీంరావు, డీఎస్పీ రఘుచందర్, జగిత్యాల టౌన్ సీఐ వేణుగోపాల్‌లు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, నిర్ణీత సమయంలోగా అభ్యర్థులను పరీక్ష కేంద్రాలకు ఆటోలు, బైక్‌ల ద్వారా తరలించారు. అడిషనల్ ఎస్పీ భీంరావు, డీఎస్పీ రఘుచందర్ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహించారు. పరీక్షా కేంద్రాలను సందర్శిస్తూ పోలీసులకు సలహాలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రశ్నాపత్రాలు పరీక్ష కేంద్రాలకు, తిరిగి జవాబు పత్రాల తరలింపులో పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు.

జగిత్యాల కలెక్టరేట్: హెల్ప్ డెస్క్ వద్ద అభ్యర్థులను తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్న ఆటోలు

నేడు మెట్‌పల్లికి హైకోర్టు న్యాయమూర్తి రాక

ఈవీ వేణుగోపాల్

మెట్‌పల్లి, నవంబర్ 17: హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఈవీ వేణుగోపాల్ సోమవారం సాయంత్రం మెట్‌పల్లికి రానున్నారు. ఈ నెల 19న మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతిదేవి ద్వాదశ దినకర్మ, 20న పట్టణ శివారులోని వీఆర్ఎం గార్డెన్స్‌లో జరిగే పెద్దకర్మ కార్యక్రమానికి కుటుంబ సభ్యులతో కలిసి హాజరవుతారు. అనంతరం రాత్రి తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్తారు. కాగా, మాజీ ఎమ్మెల్యే జ్యోతిదేవి జస్టిస్ ఈవీ వేణుగోపాల్‌కు స్వయానా చిన్నమ్మ.

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

పనులను పరిశీలిస్తున్న దావ వసంత

రాయికల్, నవంబర్ 17: బీఆర్ఎస్ హయాంలోని రాయికల్ పట్టణం, మండలం అభివృద్ధి చెందిందని, ఎమ్మెల్సీ కవిత చొరవతోనే అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరయ్యాయని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పేర్కొన్నారు. రాయికల్ -రామోజీపేట రోడ్, మైతాపూర్ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఆదివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మైతాపూర్ బ్రిడ్జికి రూ. 2.95 కోట్లు , రాయికల్- రామోజీపేట బ్రిడ్జికి రూ. 1.40 కోట్లు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్సీ కవిత చొరవతో మంజూరయ్యాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే సుమారు 70 శాతం వరకు నిర్మాణ పనులు పూర్తయ్యాయన్నారు. మిగతా 30శాతం పూర్తి చేయించి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలనే సోయి ఇక్కడి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు లేకుండా పోయిందన్నారు. కేసీఆర్, కవిత, కేటీఆర్ నాయకత్వంలో ప్రజాసమస్యలపై బీఆర్ఎస్ పక్షాన నిరంతరం పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాయికల్ మండలాధ్యక్షుడు బర్కం మల్లేశ్, పట్టణాధ్యక్షుడు అనిల్, మండల మహిళాధ్యక్షురాలు స్పందన, మండల ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు, కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి, మండల సమన్వయ కమిటీ సభ్యులు కంటి గంగారాం, దొంతి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసు నమోదు బాధాకరం

జగిత్యాల రూరల్, నవంబర్ 17: పెగడపల్లి సింగిల్ విండో చైర్మన్ ఓరుగంటి రమణారావుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కావడం బాధాకరమని, ఆయనకు అండగా ఉంటామని బహుజన నాయకులు స్పష్టం చేశారు. జగిత్యాలలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. పార్టీలకు అతీతంగా రమణారావు నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసిమెలిసి ఉండేవారని పేర్కొన్నారు. రమణారావుకు దళిత, బహుజన, కార్మిక సంఘాలు అండగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో బహుజన నాయకులు చిర్ర శంకర్, సంపత్ కుమార్, వేణుగోపాల్, శంకర్, భీమయ్య, నాగరాజు, సతీశ్, వికాశ్, బ్రహ్మయ్య, తిరుపతి, జయరాజ్, సోమశేఖర్, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

ఓబన్న విగ్రహ నిర్మాణానికి భూమి పూజ

మల్లాపూర్, నవంబర్ 17: మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో వడ్డే ఓబన్న విగ్రహ నిర్మాణ పనులకు ఆదివారం వడ్డెర సంఘం సభ్యులు, ప్రజాప్రతినిధులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోరాటయోధుడు ఓబన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మర్రిపల్లి మల్లయ్య, గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, సంగ రాజన్న, పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, సిరిపురం రవీందర్, ముద్దం సత్యనారాయణ, కమిటీ సభ్యులు మహేశ్, నరేశ్, శ్రీనివాస్, నర్సారెడ్డి, పాపయ్య, మహేశ్, రాజం, సాయిలు, రాజ్‌కుమార్, రాజు, విజయ్, శివాజీ, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

పేద యువతి వివాహానికి ఆర్థిక సాయం

సారంగాపూర్, నవంబర్ 17: బీర్‌పూర్ మండలం తాళ్లధర్మారం గ్రామానికి చెందిన నిరుపేద నారపాక ఆశయ్య కూతురు స్నేహ వివాహానికి ఆదివారం మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఆర్థిక సాయం అందజేశారు. మాజీ సర్పంచులు నల్ల మైపాల్ రెడ్డి, చిక్రం సుగుణ-మారుతి, ఎలగందుల అశోక్, పర్వతం రవి, చుంచు నరేందర్ రూ. 10 వేలు, మాజీ ప్రజాప్రతినిధులు నారపాక రమేశ్ రూ. 5 వేలు, ఎడ్ల సుశిన్ రూ. 2 వేలు, ఉప సర్పంచ్ హరీశ్ రూ. వెయ్యి, కాంగ్రెస్ మండల నాయకులు రూ. 5 వేల చొప్పున అందజేశారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

మారుతీనగర్, నవంబర్ 17: మెట్‌పల్లిలో శివ భక్త మార్కండేయ ఆలయ పునర్నిర్మాణానికి గుంటుక శంకర్-శ్యామల దంపతులు రూ.2,02,500 ఆదివారం పద్మశాలీ సంఘం పట్టణాధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాంకు అందజేశారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం ఉపాధ్యక్షులు సంకు ఆనంద్, అన్నం నాగరాజు, కోశాధికారి బేతు భాస్కర్, ప్రచార కార్యదర్శి భూపతి, కార్యవర్గ సభ్యులు గురుడు హన్మాండ్లు, ఆడెపు రమణ, పిన్నంశెట్టి గంగాధర్, చిన్నయ్య, ప్రసాద్, శ్యామ్, అమర్, పద్మశాలీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

ధర్మపురి, నవంబర్ 17: కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని డీసీఎమ్మెస్ చైర్మన్ డా. ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. ధర్మపురి సహకార సంఘం ఆధ్వర్యంలో కమలాపూర్, నేరెళ్ల, సిర్వంచకోట గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ చిలుముల లావణ్య-లక్ష్మణ్, సహకార సంఘం ఉపాధ్యక్షుడు షేర్ల రాజేశం, ఏఎంసీ ఉపాధ్యక్షుడు సంగ నర్సింహులు, డైరెక్టర్లు పెరుమాండ్ల ఎల్లాగౌడ్, జాజాల లక్ష్మి, పెరుక రమేశ్, కుమ్మరి రవి, సీఈవో రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి క్షేత్రంలో భక్తుల రద్దీ

ధర్మపురి, నవంబర్ 17: ధర్మపురి క్షేత్రంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక మాసంతో పాటు ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి తరలివచ్చారు. మొదట గోదావరిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు జరిపించుకొని గోదావరిలో దీపాలను వదిలారు. అనంతరం ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామివారలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలోని ఉసిరి చెట్టు వద్ద దీపాలను వెలిగించారు. బ్రాహ్మణులకు దీపదానాలు చేసుకున్నారు.

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శ

వెల్గటూర్, నవంబర్ 17: ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చంద్రారెడ్డి తండ్రి రాజారాం రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్‌లోని దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఆదివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వెళ్లి పరామర్శించి, రాజిరెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నాడు. ఇక్కడ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వోరుగంటి రమణారావు తదితరులున్నారు.

పిల్లలతో సహా వివాహిత అదృశ్యం

కోరుట్ల, నవంబర్ 17: పట్టణంలోని రాంనగర్ కాలనీకి చెందిన ఓ వివాహిత పిల్లలతో సహా నాలుగు రోజుల క్రితం అదృశ్యమైంది. ఎస్ఐ శ్రీకాంత్, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రాంనగర్ కాలనీకి చెందిన కేలేటి మహితశ్రీ అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్తున్నట్లు చెప్పి తన పిల్లలు విజ్ఞశ్రీ, విగ్నేష్, వేదాంశ్‌తో కలిసి గురువారం నుంచి కనిపించకుండా పోయింది. బంధువులు తెలిసిన వారి ఇండ్లల్లో వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో పోలీసులను ఆశ్రయించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు వివాహిత ఫోన్ కాల్ డేటాను పరిశీలిస్తున్నారు. కాగా, వివాహిత ఫోన్ స్విచ్ఛాఫ్ ఉండడంతో కేసు పురోగతిలో జాప్యం జరుగుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. మహితశ్రీ భర్త రంజిత్ గల్ఫ్‌లో ఉండగా విషయం తెలియగానే ఆదివారం ఇంటికి చేరుకున్నాడు. భార్య, పిల్లలను తన చెంతకు చేర్చాలని వేడుకుంటున్నాడు. వివాహిత అదృశ్యం ఘటనపై విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల తొలగింపు ఎప్పుడో..!

7వ వార్డులో రోడ్డుపై ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ (ఫైల్)

మారుతీనగర్, నవంబర్ 17: మెట్‌పల్లి పట్టణంలోని పలు కాలనీల్లో రోడ్లపై విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉండడంతో ఆయా కాలనీల వాసులు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్ రోడ్డులోని గ్రంథాలయం, వెల్లుల్ల రోడ్డులోని పాతబస్టాండ్, 7వ వార్డు (హనుమాన్‌నగర్)లోని అభయ హస్త హనుమాన్ కాలనీలో గల ట్రాన్స్‌ఫార్మర్లను రోడ్డు విస్తరణలో భాగంగా ప్రజా రవాణా అవసరాల నిమిత్తం తొలగించాల్సి ఉంది. నేటికి ట్రాన్స్‌ఫార్మర్లు తొలగించకపోవడంతో ద్విచక్రవాహనదారులు, కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యామ్నాయ చర్యలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను మార్చడానికి అంచనా వ్యయాన్ని పట్టణ ప్రగతిలో భాగంగా అప్పటి మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ హయాంలో విద్యుత్ అధికారులను ఆయన కోరారు. దీంతో విద్యుత్ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్లను మార్చేందుకు నిధుల వ్యయాల అంచనాలను మున్సిపల్ కమిషనర్‌కు అందజేసినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. కానీ, రెండేళ్లు గడుస్తున్నా మున్సిపల్ నుంచి నిధులు మంజూరు కాకపోవడంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు అలాగే ఉన్నాయి. కాగా, ఈ విషయమై విద్యుత్ అధికారులను సంప్రదించగా మున్సిపల్ నుంచి నిధులు మంజూరు చేయకపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్లను మార్చలేదన్నారు. ఈ విషయమై పలువురు కాలనీవాసులు టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు సహకారంతో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబును కలిసి మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ చేస్తున్న నిర్లక్ష్యంపై వినతి పత్రం ఇచ్చినట్లు సమాచారం.

పేదల ఇండ్లను తొలగించడం సరికాదు

జగిత్యాల, నవంబర్ 17: మూసీ నది సుందరీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇండ్లను తొలగించడం సరికాదని భారత సురక్ష సమితి నాయకుడు ఏసీఎస్ రాజు పేర్కొన్నారు. జగిత్యాలలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో నిరుపేదల ఇండ్లను కూలగొట్టి నిలువ నీడ లేకుండా చేసి రాక్షసానందం పొందుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం బాధితులకు న్యాయం చేసిన తర్వాతనే మూసీ ప్రక్షాళన చేపట్టాలని డిమాండ్ చేశారు. సత్యనారాయణ, పోచమల్లు, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, మల్లికార్జున్, రాజేశ్వర్ రావు, బాశెట్టి దుబ్బరాజం, ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

రెండు ఉద్యోగాలు సాధించిన రైతు బిడ్డ

సాయికిరణ్‌రెడ్డి

పెగడపల్లి, నవంబర్ 17: పెగడపల్లి మండలం ఐతుపల్లి గ్రామానికి చెందిన కట్కూరి సుధాకర్‌రెడ్డి-అరుణ దంపతుల కొడుకు సాయికిరణ్‌రెడ్డి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. వ్యవసాయంతో పాటు కూరగాయల సాగుతో జీవనం సాగించే రైతు బిడ్డ రెండు ప్రభుత్వ కొలువులు సాధించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సాయికిరణ్‌రెడ్డి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి, ప్రస్తుతం శిక్షణ పొందుతున్నాడు. అలాగే, గ్రూప్-4లో మున్సిపల్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించాడు. సాయికిరణ్‌రెడ్డి తల్లిదండ్రులతో కలిసి వ్యవసాయ పనులు చేస్తూనే ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. ఈ సందర్భంగా సాయికిరణ్‌రెడ్డి మాట్లాడుతూ, గ్రూప్-1 సాధించడమే లక్ష్యంగా ప్రయత్నం చేస్తానని పేర్కొన్నాడు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED HELPERS
jobs Apply Now!
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All
CHANGE OF NAME
★ I, Pittala Lasya Sri W/o. Pittala Naresh (Old Name) H.No. 8-69, Rudrangi Village & Mandal Rajanna Sircilla Dist. My Name Was Changed To PITTALA KAVYA W/o. PITTALA NARESH (New Name)
NTK-00000
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఆలయ నిర్మాణ పనులకు భూమిపూజ

జగిత్యాల/జగిత్యాలరూరల్, నవంబర్ 17: జిల్లా కేంద్రంలోని నవదుర్గా పీఠ క్షేత్రంలో నూతన ఆలయ నిర్మాణ పనులకు నంబి వేణుగోపాలా చార్య కౌశిక ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. ఆలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో తిగుళ్ల విష్ణు శర్మ, మృత్యుంజయం, సాంబయ్య, శ్రీమాన్ నంబి వాసుదేవ చార్య కౌశిక, భరత్, భక్తులు, నవదుర్గా సేవా సమితి ట్రస్టు సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్ కొలగాని సత్యంప్రేమలత, తదితులు పాల్గొన్నారు.

ముగిసిన వెంకన్న బ్రహ్మోత్సవాలు

కోరుట్ల రూరల్, నవంబర్ 17: వెంకటాపూర్ గ్రామ శివారులోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఆదివారం ముగిశాయి. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోట నారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు కట్కం రాజేశ్, ఆలయ ఈవో విక్రమ్, నాయకులు విఠల్ రవీందర్‌రెడ్డి, బర్కం నర్సయ్య, బాస చంద్రశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పిచ్చికుక్కల దాడిలో 10 మందికి గాయాలు

కథలాపూర్, నవంబర్ 17: కథలాపూర్ మండలం తక్కళ్లపెల్లి గ్రామంలో పిచ్చి కుక్కల దాడిలో 10 మందికి తీవ్రగాయాలైనట్లు గ్రామస్తులు ఆదివారం తెలిపారు. రెండు పిచ్చి కుక్కలు రోడ్డు వెంట నడుచుకుంటూ పోయినవారిపై కరిచి గాయపరిచినట్లు పేర్కొన్నారు. కుక్కల దాడిలో గాయపడిన పలువురు కథలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, కోరుట్ల ఏరియా దవాఖానలో చికిత్స చేయించుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. కుక్కల బెడద నుంచి కాపాడాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మేడిపల్లి, నవంబర్ 17: బీమారం మండలం వెంకట్రావుపేట గ్రామంలో జగిత్యాలకు చెందిన భారతి దవాఖాన ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన వచ్చింది. ఈ శిబిరంలో సుమారు 300 మందికి పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. అనంతరం వైద్య శిబిరం నిర్వహించిన దవాఖాన వైద్యులను గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీనివాస్, నాగరత్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

మేడిపల్లి, నవంబర్ 17: జిల్లాలోని మేడిపల్లి, భీమారం, కథలాపూర్ మండలాల వినియోగదారుల కోసం ఈనెల 19న మన్నెగూడెం విద్యుత్ ఉపకేంద్రంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు మెట్‌పల్లి డీఈ గంగారాం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని మూడు మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తైక్వాండో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల, నవంబర్ 17: పట్టణంలోని పీఆర్‌బీఎం జూనియర్ కళాశాల విద్యార్థి రోహిత్ రాష్ట్రస్థాయి తైక్వాండో క్రీడా పోటీల్లో ప్రతిభ చూపి కాంస్య పతకం సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్‌కుమార్ తెలిపారు. రోహిత్‌ను ఆదివారం తైక్వాండో నేషనల్ కోచ్, తైక్వాండో క్లబ్ ఫౌండర్ నావనంది రమేశ్, తదితరులు అభినందించారు.

కోరుట్ల, నవంబర్ 17: పట్టణంలోని మాస్ట్రో జూనియర్ కళాశాల విద్యార్థిని బోడ నందిని జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ ఆకుల రాజేశ్ ఆదివారం తెలిపారు. నందినితో పాటు తైక్వాండ్ నేషనల్ కోచ్ రమేశ్‌ను కళాశాల అధ్యాపకులు అభినందించారు.

15,504 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు

సారంగాపూర్, నవంబర్ 17: మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆదివారం వరకు 15,504 క్వింటాళ్లు కొనుగోలు చేసినట్లు ఏపీఎం రాజయ్య తెలిపారు. 13,453 క్వింటాళ్ల ధాన్యం మిల్లులకు తరలించినట్లు పేర్కొన్నారు.

సంఘాలు-కార్యవర్గం

సాగర్‌రావు, వేణుగోపాలరావు

జగిత్యాల, నవంబర్ 17: జగిత్యాలలో వెలమ సంక్షేమ మండలి జిల్లా కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు కొలుగూరి దామోదర్ రావు, కొండపల్కల వెంకటేశ్వరరావు, చీటీ రామకృష్ణారావు, పునుగోటి వెంకటేశ్వర రావు తెలిపారు అధ్యక్షుడిగా అయిల్నేని సాగర్ రావు, ప్రధాన కార్యదర్శిగా దన్నపునేని వేణుగోపాలరావు, కోశాధికారిగా వెన్నమనేని కృష్ణారావు, ఉపాధ్యక్షులుగా బండారి దివాకర్ రావు, ఎస్ కమలాకర్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఇమ్మనేని ప్రశాంతరావు, అయిల్నేని రవీందర్రావు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా యాచమనేని అజయ్ రావు, తాండ్ర అనిల్ రావు, మేన్నేని ప్రవీణ్ రావు, కల్వకుంట్ల రాంప్రసాద్ రావు, పునుగోటి సురేందర్ రావు, మేన్నేని సురేందర్ రావు, మహిళా కార్యవర్గ సభ్యులుగా బోయినపల్లి హరిప్రియ, బల్మూరి సరళ, అయిల్నేని శ్రీలత ఎన్నికయ్యారు. కార్యవర్గాన్ని సంఘ సభ్యులు అభినందించారు.

కోరుట్ల, నవంబర్ 17: పట్టణ గృహలక్ష్మి హౌసింగ్ సొసైటీ (టీచర్స్ కాల